సీఎం జగన్‌తోనే పేదల అభ్యున్నతి


వెలిగండ్లలో సంక్షేమ పట్టికను ఆవిష్కరిస్తున్న నాయకులు


యర్రగొండపాలెం: డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరిస్తున్న నాయకులు

మార్కాపురం టౌన్: పేద ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు ఆంధ్రప్రదేశ్ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్, పార్టీ పట్టణాధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ అన్నారు. గురువారం 14వ సచివాలయం 24, 25 వార్డుల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. సచివాలయ పరిధిలో 2,530 మందికి డీబీటీ, నాన్ డీబీటీ కింద రూ.19.66 కోట్లు అందించినట్లు వెల్లడించారు. అనంతరం సంక్షేమ లబ్ధి పట్టికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్–2 అంజమ్మ శ్రీనివాసులు, డీఈ సుబానీ, కౌన్సిలర్లు బుశ్శెట్టి నాగేశ్వరరావు, నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి

కొనకనమిట్ల: మండలంలోని వెలిగండ్లలో సర్పంచ్ పాతకోట వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు మాట్లాడుతూ.. సచివాలయ పరిధిలో సంక్షేమం, అభివృద్ధికి నాలుగున్నరేళ్లలో రూ.15 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. సంక్షేమ పట్టికను, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ అద్దంకి శ్రీనివాసమూర్తి, వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, మునగపాడు సర్పంచ్ సిద్దానబి తదితరులు పాల్గొన్నారు. జ

ప్రతీ గడపకు జగన్ అండ

పుల్లలచెరువు: ప్రతీ గడపకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో ప్రతి ఇంటిపై వైఎస్సార్ జెండా ఎగురవేయాలని మండల పార్టీ అధ్యక్షుడు బీవీ సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని యండ్రపల్లి సచివాలయం పరిధిలో నోడల్ అధికారి శరత్‌బాబు ఆధ్వర్యంలో సర్పంచ్ లక్ష్మీనరసమ్మ అధ్యక్షతన గురువారం వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పాలనతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు వైఎస్ జగన్ అండగా నిలుస్తున్నారన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా ప్రతి ఒక్కరూ సంక్షేమ పాలన సాగాలని, రాష్ట్రానికి మళ్లీ జగనే సీఎం కావాలని ఆకాంక్షిస్తున్నారని వెల్లడించారు. గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ బుక్‌లెట్‌ను పంపిణీ చేసి అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ లాజర్, చాపలమడుగు సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రాములు, మండల సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు, నాయకులు స్వామి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

యర్రగొండపాలెం: అన్ని వర్గాలకు చెందిన పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని వీరభద్రాపురం సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం సచివాలయ పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం డిస్‌ప్లే బోర్డులను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేసి ఇంటింటికీ వెళ్లి ఏపీకి జగన్‌మోహన్‌రెడ్డే ఎందుకు సీఎం కావాలన్న అంశంపై ప్రజలకు వివరించారు. జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, మండల పరిషత్ వైస్ చైర్మన్ ఎం.ఆదిశేషు, సర్పంచ్ ఆశీర్వాదం, నాయకులు వెన్నా మోహన్‌రెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, ఎన్.వెంకటరెడ్డి, బి.బాలచెన్నయ్య, బాదర్‌రెడ్డి పాల్గొన్నారు.

తురిమెళ్లలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

కంభం: మండలంలోని తురిమెళ్లలో గురువారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీడీఓ ప్రసాద్ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్ అక్తర్ రసూల్ ఆయుష్మాన్ భారత్, పీఎం పోషణ అభియాన్ పథకాలపై అవగాహన కల్పించారు. డ్రోన్‌లతో పొలాల్లో నానో ఎరువులు ఏ విధంగా ఉపయోగించాలో ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్ మాదా సుభద్ర, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


తురిమెళ్లలో డ్రోన్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

మంత్రి ఆదేశాలతో రోడ్డుకు మరమ్మతులు


మరమ్మతులు చేయకముందు రోడ్డు పరిస్థితి


మరమ్మతులు చేసిన తర్వాత సాఫీగా ఉన్న రోడ్డు

యర్రగొండపాలెం: రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆదేశాలతో స్థానిక త్రిపురాంతకం రోడ్డుకు అధికారులు గురువారం మరమ్మతులు చేపట్టారు. ఈ రోడ్డులో ఏర్పడిన గుంతలతో రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి మరమ్మతులు చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నారు. దీంతో త్రిపురాంతకం రోడ్డులో వాహనాలపై ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణం చేయవచ్చంటూ మంత్రికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఆడుదాం ఆంధ్రా కిట్ల పంపిణీ

పెద్దదోర్నాల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని సచివాలయాలకు ఆడుదాం ఆంధ్రా కిట్లను ఎంపీపీ గుమ్మా పద్మజ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఘంటా రమణారెడ్డి, కటకానిపల్లి సర్పంచ్ పిక్కిలి కోటిలింగం, ఎంపీడీఓ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కార్యదర్శులకు కిట్లు పంపిణీ చేశారు.


కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ గుమ్మా పద్మజ

మిరప రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

తాళ్లూరు (ముండ్లమూరు): అధిక వర్షానికి నీరు నిలిచిన మిరప పొలాల్లో రైతులు తక్షణమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. మండలంలోని కొర్రపాటివారిపాలెం, తాళ్లూరు, శివరామపురం గ్రామాల్లో గురువారం క్షేత్ర పర్యటనలో భాగంగా మిరప పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ మిరప సున్నిత పంట కనుక అధిక వర్షాలు పడిన సమయంలో తగిన యాజమాన్య పద్ధతులు చేపట్టాలన్నారు. అధిక తేమ ఉంటే ఎకరాకు 50 కేజీల యూరియా, 25 కేజీల పొటాషియం వేసుకోవాలన్నారు. అదే పదునులో 200 కిలోల వేపపిండి కూడా వేయాలన్నారు. తేమ తక్కువ ఉంటే పొటాషియం నైట్రేట్ ఒక శాతం ద్రావణాన్ని అనగా పది గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. పది రోజుల వ్యవధిలో పైరుపై పది రోజుల వ్యవధిలో పిచికారీ చేసుకోవాలన్నారు. పైరులో సూక్ష్మధాతు లోపం వచ్చే అవకాశం ఉన్నందున సూక్ష్మపోషకాల మిశ్రమం అనగా ఫార్ములా–4 లేదా ఫార్ములా–6 లేదా ఆగ్రోమిన్ మాక్స్‌ను రెండు గ్రాములు లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో మూడు సార్లు పిచికారీ చేసుకోవాలన్నారు. ఆయన వెంట వీపీఏలు, రైతులు ఉన్నారు.

నిలిచిన ఆధార్ సేవలు

బేస్తవారిపేట: స్థానిక సచివాలయం–1లో ఆధార్ సేవలను నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బేస్తవారిపేట మండలానికి ఆధార్ నమోదు కేంద్రం బేస్తవారిపేట సచివాలయం–1కు కేటాయించారు. ఎనిమిది నెలలుగా ఆధార్ సేవలు లేకపోవడంతో పక్క మండలానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్ ఆరు నెలలు కంభం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శిక్షణ కోసం వెళ్లారు. డీఏ విధుల్లోకి చేరి రెండు నెలలు అవుతుంది. ప్రింటర్ పనిచేయడం లేదంటూ ఆధార్ సేవలు మొదలు పెట్టలేదు. కరెంట్ బిల్, 1బీ, అడంగల్, పలు సేవల కోసం సచివాలయానికి వచ్చే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మేజర్ పంచాయతీ సచివాలయంలో నిత్యం ప్రింటర్ పనిచేయడం లేదంటూ సేవలు నిలిపివేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మీసేవ కేంద్రాల్లో కూడా ఆధార్ సేవలు లేకపోవడంతో బేస్తవారిపేట మండలం నుంచి కంభం మండలం వెళ్లాల్సి వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేస్తే అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు సేవలు అందకుండ చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి నరేంద్రను వివరణ కోరగా ఒకసారి మరమ్మతులు చేయిస్తే మళ్లీ పనిచేయడం లేదని, పంచాయతీలో ఫండ్ లేకపోవడంతో సమస్య ఏర్పడిందని చెప్పారు.

రైతులను ఆదుకోవాలి

తర్లుపాడు: మిచాంగ్ తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం విజ్ఞప్తి చేసింది. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం రైతు సంఘ నాయకులు పర్యటించారు. ఒక్కో ఎకరాకు రూ.50 వేల చొప్పున రైతులకు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు గుమ్మా బాలనాగయ్య, నాయకులు ఏరువ పాపిరెడ్డి, డి.వెంకట సుబ్బారెడ్డి, బి.అల్లూరయ్య, రావి వెంకటరెడ్డి, కె.అల్లూరెడ్డి, కంది రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల గ్యాస్ సిలిండర్ల పంపిణీ

అర్ధవీడు (కంభం): మండలంలోని నాగులవరంలో గురువారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉజ్వల పథకం కింద లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. పీఎం ముద్ర యోజన, పీఎం ఆవాస్ యోజనపై ప్రజలకు ఎంపీడీఓ మస్తాన్ వలి అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతున్న ఆరోగ్య పథకాలను డాక్టర్ ఆకాష్ వివరించారు. పీఎం జనారోగ్య యోజన కింద ఏటా కుటుంబానికి రూ.5 లక్షల విలువైన ఆరోగ్య బీమా వర్తిస్తుందని తెలిపారు. సర్పంచ్ డి.సావిత్రి, కార్యదర్శి అనూహ్య, సచివాలయ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకోవాలి

ఉలవపాడు: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు ఉపయోగించుకోవాలని ఎంఈఓ రమణయ్య, సర్పంచ్ సుధారాణి అన్నారు. రామాయపట్నం, వీరేపల్లి గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం బాలికల విద్య కోసం ఎన్నో పాఠశాలలు నెలకొల్పడం, వాటిని ఎక్కువనిధులు అందచేస్తుందన్నారు. మహిళా సంక్షేమం పట్ల ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధను గుర్తించి అన్ని రకాల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం పీఎంవై కార్డులను అందచేశారు. ఎంఈఓ రమణయ్య, వ్యవసాయాధికారి తిరుమలజ్యోతి, ఏపీఎం నవీన్, సర్పంచ్ వెంకటసుధారాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతురాజు, అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలోని షిరిడీ సాయి మందిర్‌లో ఆలయ నిర్వాహకుడు కొల్లూరు సత్యన్నారాయణ ఆధ్వర్యంలో పేదలకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఆలయ నిర్వాహకుడు మాట్లాడుతూ.. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున యాచకులు, నిరుపేదలు 60 మందికి దుప్పట్లు పంపిణీ చేశామన్నారు.

ఐటీఐ కళాశాలలో ఉచిత శిక్షణ

కందుకూరు రూరల్: స్థానిక టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో పీఎంకేవీవై 4.0 పథకం ద్వారా మూడు నెలల అసోసియేట్ డేటా ఎంట్రీ ఆపరేటర్ (కంప్యూటర్) ఉచిత శిక్షణ కోర్సు ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జేహెచ్ హర్షవర్ధన్ తెలిపారు. 18 ఏళ్లు నిండిన యువత పది, ఆపై అర్హత ఉన్న నిరుద్యోగులకు స్వల్ప కాలిక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఎస్‌ఎస్‌సీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, పాస్‌ఫోర్ట్ సైజ్ ఫొటోతో కళాశాలలో సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు 81859 55585, 91824 91072, 91774 60894 నంబర్లను సంప్రదించాలన్నారు.

యునాని వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

గుడ్లూరు: యునాని ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యునాని వైద్యాధికారి విమలాప్రియదర్శిని అన్నారు. మండలంలోని గుండ్లపాలెంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

గంధ మహోత్సవం ప్రారంభం

పామూరు: పట్టణంలోని సీఎస్‌పురంరోడ్డులో ఉన్న హజరత్ మహబూబ్ సుబాని దర్గా 47వ గంధ మహోత్సవం గురువారం రాత్రి ఘనంగా ప్రారంభమైంది. ఈసందర్భంగా దర్గాలో పలువురు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని మొక్కులు తీర్చుకుని ముజావర్ల దీవెనలు పొందగా, గంధ మహోత్సవంలో హిందూ, ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాను ప్రత్యేక విద్యుద్దీపాలంకరణలో సుందరంగా తీర్చిదిద్దారు. భక్తులకు వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు సెట్రింగ్‌చాంద్‌బాషా అన్నదానం ఏర్పాటు చేశారు.

900 హెక్టార్లలో వరి పైరుకు నష్టం


పంట నష్టంపై రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ రమాదేవి


ఆముదాలపల్లిలో మిరప తోటను పరిశీలిస్తున్న హెచ్‌ఓ సంధ్య

- 100 హెక్టార్లలో పొగాకు పంట కూడా..
- ఏడీఏ రమాదేవి వెల్లడి

మార్కాపురం: మార్కాపురం వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలో మిచాంగ్ తుఫాన్ వల్ల సుమారు 900 హెక్టార్లలో వరి, 100 హెక్టార్లలో పొగాకు పంటకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా నివేదికను ప్రభుత్వానికి పంపినట్లు ఏడీఏ రమాదేవి తెలిపారు. ×మార్కాపురం వ్యవసాయ సబ్‌డివిజన్‌లో మార్కాపురం, పెద్దారవీడు, తర్లుపాడు, కంభం, అర్ధవీడు మండలాలున్నాయి. తుఫాన్, ఈదురుగాలుల వల్ల కంభం, రావిపాడు, మార్కాపురం మండలాల్లోని కొండేపల్లి, భూపతిపల్లి, తర్లుపాడు మండలాల్లోని వివిధ గ్రామాల్లో సాగుచేసిన వరిపైరు గాలులకు పడిపోయింది. పెద్దారవీడు మండలంలో సుమారు 100 హెక్టార్లలో పొగాకు పంట దెబ్బతిన్నట్లు గుర్తించాం. ఖరీఫ్‌లో సుమారు 950 హెక్టార్లలో వరి పంట సాగుచేశారని, రబీలో కూడా సాగవుతోందిॅని ఏడీఏ తెలిపారు. వరిలో నీరు నిల్వ ఉంటే వేరుకుళ్లు ఆశించే ప్రమాదముందని రైతులను హెచ్చరించారు. తెగుళ్లు సోకకుండా ప్రొపికొనజోల్ ఒక మి.లీ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. పంట నష్టం అంచనాలో మార్కాపురం ఏఓ శ్రీనివాసరెడ్డితోపాటు ఆయా మండలాల ఏఓలు, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొంటున్నారని తెలిపారు.

మిరప రైతులకు సూచనలు

పొదిలి రూరల్: పొదిలి మండలంలోని ఆముదాలపల్లి, కుంచేపల్లి గ్రామాల్లో వర్షానికి దెబ్బతిన్న మిరప తోటలను గురువారం ఉద్యానవన శాఖ అధికారి డి.సంధ్య పరిశీలించారు. మండలంలో 748 ఎకరాల్లో మిరప సాగవుతోందని తెలిపారు. పంట నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేస్తున్నామన్నారు. పొలాల్లో నిలిచిన నీటిని త్వరగా బయటకు పంపి, 19–19–19 లేదా 13–0–45 పిచికారీ చేయాలని చెప్పారు. మిరపకు వేరుకుళ్లు సోకకుండా మెటలాక్సిల్+మాంకోజెబ్ రెండు గ్రాముల మందును లీటరు నీటిలో కలిపి మొక్క మొదటి భాగంలో పోయాలని సూచించారు. బ్యాక్టీరియా, ఆకుమచ్చ, క్యానోఫర్ ఆశించకుండా ముందు జాగ్రత్త చర్యగా కాపర్ ఆక్సీక్లోరైడ్ మూడు గ్రాములు+ప్లాంటోమైసిన్ ఒక గ్రాము అజాక్సీస్ట్రోబిన్ ఒక మిల్లీలీటరు మందును లీటరు నీటితో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఆమె వెంట వీఏఏలు ఉన్నారు.

చదువుపై దృష్టి సారించాలి

మార్కాపురం: విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని సచివాలయ మహిళా పోలీస్ శిరీష సూచించారు. స్థానిక వాసవీ విద్యానికేతన్‌లో శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. బాగా చదువుకుని తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని ఆకాంక్షించారు. డైరెక్టర్ కె.రంగయ్య మాట్లాడుతూ.. గురువులపై గౌరవం, భవిష్యత్తుపై లక్ష్యం ఉంటే అనుకున్నది సాధించవచ్చని తెలిపారు. వికాస తరంగిణి సమన్వయకర్త కె.విజయ, ఎల్.లావణ్య మాట్లాడుతూ.. పట్టుదల, క్రమశిక్షణతోనే విజయం సొంతమవుతుందని తెలిపారు. అనంతరం మహిళా పోలీస్‌ను సన్మానించారు. కళాశాల ఏఓ రంజిత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


శిరీషను సన్మానిస్తున్న సభ్యులు

జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు చేయూత

తర్లుపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం దుప్పట్లు, దుస్తులు అందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ జి శ్రీనివాసులు, అసిస్టెట్ ప్రాజెక్టు డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డిని హెచ్‌ఎం సుధాకర్ అభినందించారు. ప్రతి నెలా విద్యార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకాలు, కాస్మోటిక్స్ అందిస్తూ విద్యార్థుల శ్రేయస్సుకు సహకరిస్తున్న సంస్థ ప్రతినిధులనుతల్లిదండ్రులు,ఉపాధ్యాయులు అభినందించారు.


విద్యార్థులకు దుప్పట్లు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని జీసస్ హీలింగ్ టెంపుల్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి సర్పంచ్ చిత్తూరి హారిక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జీసస్ హీలింగ్ టెంపుల్ ఫౌండర్ సింగా ఏసన్న ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో హాజరైన సర్పంచ్ చిత్తూరి హారిక మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననం అందరూ సంతోషించాల్సిన విషయమన్నారు. పాపులను రక్షించేందుకు ఏసు క్రీస్తు భూమ్మీదికి వచ్చారని, ఈ నెల అంతా క్రైస్తవులు మాత్రమే కాక అందరూ జరుపుకునే పండుగని ఆమె పేర్కొన్నారు. హెప్సిబారాణి, పాస్టర్స్ యూనియన్ అధ్యక్షుడు సింగా రాజేష్, ఏబీఎం సంఘ పాస్టర్ విజయకుమార్ పాల్గొన్నారు.


సెమీ క్రిస్మస్ వేడుకల్లో సర్పంచ్ చిత్తూరి హారిక

మిరప తోటల్లో నీటిని బయటకు పంపాలి

- ఉద్యాన శాఖాధికారి ప్రత్యూష

జరుగుమల్లి: మిరప తోటల్లో నిలిచిన వర్షం నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపాలని ఉద్యానవన శాఖాధికారి డి.ప్రత్యూష సూచించారు. మండల పరిధిలోని ఎడ్లూరపాడులో మిరప తోటలను ఆమె గురువారం పరిశీలించారు. మిరప తోటల్లో 19;10;19; యూరియా వేయాలని, అంతర సేద్యం చేసి నేల ఆరేలా చూసుకోవాలన్నారు. ఎండు తెగులు, ఆకుమచ్చ తెగులు, బూజు తెగులు నివారణ చర్యలను వివరించారు. ఆమె వెంట వీఏఏ వెంగమాంబ ఉన్నారు.

ప్రతి రైతూ పంట నమోదు చేసుకోవాలి

టంగుటూరు: పొగాకు సాగు చేసిన రైతులు ఈ క్రాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు సూచించారు. గురువారం స్థానిక వేలం కేంద్రం పరిధిలోని మల్లవరప్పాడు గ్రామంలో పొగాకు పంట నియంత్రణ, ఆవశ్యకత, పొగాకు ప్రత్యామ్నాయ పంటల సాగు, నీట మునిగిన పొగాకు పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పొగాకు నాటిన 15 రోజుల్లోగా ఫారం–2ను, క్యూరింగ్ తర్వాత వచ్చిన పొగాకు పరిమాణం గురించి ఫారం–3ని బోర్డు కార్యాలయంలో అందజేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్జీఓ సిద్దరాజు, పొగాకు బోర్డు సిబ్బంది, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ బీమా అందజేత


నగదు అందజేస్తున్న చైర్మన్ గాలిరెడ్డి

పుల్లలచెరువు: మండలంలోని నాయుడుపాలెంలో బి.కోటయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. కోటయ్య భార్య భాగ్యమ్మకు గురువారం వైఎస్సార్ బీమా పథకం ద్వారా మంజూరైన రూ.10 వేల నగదును పీఏసీఎస్ చైర్మన్ గాలిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులకు ఈ పథకం వర్తింస్తుందన్నారు. మిగిలిన నగదు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు జమ చేస్తారని చెప్పారు. వెల్ఫేర్ అసిస్టెంట్ ఆనంద్‌బాబు,వలంటీర్ ఇందిర పాల్గొన్నారు.

నేడు పడిపూజ మహోత్సవం

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీ నాయకుడు కామూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో ఈ నెల 8వ తేదీన అయ్యప్ప స్వాములకు పడిపూజ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు ఈ పూజాకార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు.

ధర్మకర్తల మండలికి దరఖాస్తుల ఆహ్వానం

త్రిపురాంతకం: శ్రీత్రిపురాంతకేశ్వరస్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆలయాల ఈఓ చెన్నకేశవరెడ్డి తెలిపారు. త్రిపురాంతకంలో వెలసిన ఆలయాల ధర్మకర్తల మండలి నియామకానికి ఈ నెల 23వ తేదీలోపు తమ దరఖాస్తులను అందించాలని కోరారు. పూర్తి చేసిన దరఖాస్తులను గుంటూరు ఉప కమిషనర్ దేవదాయ ధర్మదాయ శాఖ వారికి పంపాలని చెన్నకేశవరెడ్డి సూచించారు.

జాతీయ స్థాయి పోటీలకు దొనకొండ విద్యార్థి


క్రీడాకారుడితో ప్రధానోపాధ్యాయుడు, పీఈటీ

దొనకొండ: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన 67వ అండర్–14 అంతర్ జిల్లాల హ్యాండ్‌బాల్ పోటీలు గత నెల 10 నుంచి 20వ తేదీ వరకు విజయవాడలో జరిగాయి. పోటీల్లో ప్రకాశం జిల్లా జట్టు తరఫున స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి బొరిగొర్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌లో క్రీడా నైపుణ్యాన్ని కనబరిచి జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు కె.నరసింహారావు తెలిపారు. ఈ నెల 16 నుంచి 21 వరకు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు నరసింహారావు తెలిపారు. చంద్రశేఖర్‌ను ప్రధానోపాధ్యాయుడు వీవీ రామాంజనేయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం


నగదు అందజేస్తున్న సభ్యులు

పొదిలి: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి గురువారం ఆర్థిక సాయం అందజేశారు. వివరాలు.. పిచ్చిరెడ్డి తోట కాలనీకి చెందిన లింగయ్య అనే యువకుడు మృతి చెందాడు. పేదరికం కారణంగా మట్టి ఖర్చులకు కూడా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న మానవత సంస్థ సభ్యులు లింగయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఐదు వేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు కాటూరి వెంకట నారాయణబాబు, కె.యల్లమందారెడ్డి, బండి అశోక్, బాజీ కరీముల్లా, షేక్.యాసిన్ పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన

గిద్దలూరు రూరల్: విద్యార్థులు వినియోగదారుల హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని వినియోగదారుల సంఘ అధ్యక్షుడు వీరారెడ్డి అన్నారు. జాతీయ వినియోగదారుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం విద్యార్థులకు వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు, వినియోగదారుల సంఘ కార్యదర్శి వెంకటేశ్వరరావు, సభ్యులు పీరయ్య, పిచ్చయ్య, రామిరెడ్డి, సుశీలమ్మ పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత

కంభం: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న సంఘటనం బుధవారం అర్ధరాత్రి కంభంలో వెలుగు చూసింది. గోడౌన్ ప్రసాద్ కందులాపురం కూడలిలో రేషన్ బియ్యంతో వెళ్తున్న ఆటోను పట్టుకొని అందులో ఉన్న 36 బస్తాల బియ్యాన్ని గోడౌన్‌కు తరలించారు. బియ్యం తరలింపునకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.